సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 31 మే 2024 | పేజీలు 9

# కోరిన కోరికలు తీర్చే ముత్యాలమ్మ

- దయగల తల్లి ముత్యాలమ్మ...
- జూన్ 18న దేవర మహోత్సవం...
- ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన పూజారి గంగరాజు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** భక్తి శ్రద్దలతో మొక్కుకున్న వారికి కోరిన కోర్కెలు తీర్చే పెన్నదిగా ముత్యాలమ్మ తల్లి భక్తుల హృదయాలు సుస్థిరమైన స్థానం పొందారు. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో జి.కొట్టాల అనే గ్రామంలో ముత్యాలమ్మ ఎటలో తొమ్మిది ఎకరాల విశాలమైన వాతావరణంలో ముత్యాలమ్మ స్వామి దేవాలయం ఉంది. ముత్యాలమ్మ పేటలో వెలిసిన నసనకోట ముత్యాలమ్మ స్వామి



కష్టాల్లో ఉన్న భక్తులను ఆదుకునే ఆరాధ్య దైవం. ఈ దేవాలయంది నదిన అభివృద్ధి చెందుతూ దేశ విదేశాల్లో భక్తులను ఆకర్షిస్తుంది. ముత్యాలమ్మ స్వామిని కర్ణాటక,రెండు ఆంధ్ర రాష్ట్రాల నుంచే కాదు ఇతర ప్రాంతాల నుండి కూడా నుంచి వేలాది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు..

మిగతా 4లో



# కౌంటింగ్‌కు.. కౌంట్ డౌన్

## ఇక కేవలం 4 రోజులే

- ఎగ్జిట్ పోల్స్ కోసం ఎదురుచూపులు
- బెట్టింగులు వన్ సైడే
- కూటమిదే అధికారం అంటూ జోరుగా పందాలు
- గ్రామాల నుంచి పట్టణాల దాకా అన్నిచోట్ల అదే తంతు



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. కౌంటింగ్ కు గడువు దగ్గర పడే కొద్ది అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 13న పోలింగ్ జరిగింది. దాదాపు 17 రోజుల పాటు ఓటింగ్ సరళిపై కూడికలు లెక్కలు తీసివేతలతో పోలింగ్ కేంద్రాల వారీగా సరళి ఇతరత్రా వాటిని అంచనాలు వేసుకుంటూ కాలం గడుపుతూ వస్తున్నారు. పోలింగ్ కు కౌంటింగ్‌కు మూడు వారాల వ్యవధి ఉండడంతో ఎన్నికల తర్వాత కొందరు అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులు సేద తీరేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మరి కొందరు అభ్యర్థులు ఇతర దేశాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో గడిపిన వారు ఉన్నారు.

03 పేజీలో

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్నికల కౌంటింగ్ కు సమయం దగ్గర పడుతుండడంతో వీళ్లంతా తిరిగి వస్తున్నారు. ఇక వివిధ పార్టీల ముఖ్య నేతలు అంతా వివిధ సర్వే సంస్థ నుంచి ఆరా తీస్తున్నారు. ఇక మాదే గెలుపంటే మాదే గెలుపు అంటూ టిడిపి వైసిపి నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఇక పల్లె మొదలుకొని పట్నం వరకు ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాల పైన చర్చ నడుస్తోంది. ఇక్కడ బెట్టింగ్ రాయల్



## ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా అనునిత్యం
# అప్రమత్తంగా ఉండాలి

**లా అండ్ ఆర్డర్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా 24/7 అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికలు నేపథ్యంలో లా అండ్ ఆర్డర్ పై ఎస్పీ, డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ నేపథ్యంలో లా అండ్ ఆర్డర్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్, ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకటన నేపథ్యంలో మరింత సివియర్ గా పనిచేయాలని, ప్రణాళిక ఏర్పాటు చేసుకొని గొడవలు,

మిగతా 2లో

## 1964-1974 సర్వే రికార్డులకు చెదలు

- రెండు అగ్రవర్ణాల చేతుల్లోకి 200 ఎకరాలు
- ఐఏఎస్ లకు సమర్పించిన సీనియర్ న్యాయవాదుల అర్జీలు బుట్టదాఖలు
- రూ. కోట్ల అక్రమార్జనే లక్ష్యంగా ప్రకృతి వనరులను మేస్తున్న భూవ్యాపారులు
- ఇది బ్రాహ్మణపల్లి చెరువు కన్నీటి వ్యథ

**కాపాడాల్సిన వారే కబ్జా కోరులకు చేయూతనందిస్తే ఇంకేముంది కాదేది కబ్జాకు అనర్హం అన్న నానుడి 100% అక్షర సత్యం అన్నట్లుగా ఏకంగా రెవెన్యూ దొంగ లెక్కలతో పురాతన చెరువును మాయం చేసిన ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది...**

n అనంతపురం, మేజర్ న్యూస్ -

**'మేజర్ న్యూస్' పరిశీలనలో మరిన్ని వివరాలు ఇలా..**

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో ఎటు చూసినా భూ కబ్జాలే. ఒకరిని మించి మరొకరు భూ కబ్జా కోరులు, కొందరు రెవెన్యూ అధికారులు అక్రమ సంపాదనే లక్ష్యంగా అడుగులు వేస్తూ ఆఖరికి ప్రకృతి సహజ సంపద, ప్రకృతి వనరులను సైతం వదలడం లేదు. అందుకు మచ్చుకు మరొకటి కూడేరు మండలం, శోత్రియం బ్రహ్మణపల్లి రాయలనాటి చెరువు దొంగతనం అయింది మహాప్రభూ ఇదికాస్త వినడానికి విడ్డూరం కానీ, అదే నిజం. కేవలం ఏపీలో ఆ రెండు అగ్రవర్ణాలకే గుత్తాధిపత్యం అన్నట్లుగా ప్రభుత్వం ఉన్నదా? అధికారులు పనిచేస్తున్నారా? అన్న అనుమానం ఎవరికైనా కలగక మానదు ఈ కథనం చదివితే.

04 పేజీలో

# రెవెన్యూ "దొంగ" లెక్కలు చెరువు మాయం






# పెన్నహోబిలం క్షేత్రంలో కనుల పండువగా శ్రీవారి చక్రస్నానం

## సందడి సందడిగా వసంతోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ద పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి చక్రస్నానం శాస్త్రోక్తంగా, కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు బహుళ సప్తమి గురువారం వేకువ జామునే స్వామివారికి సుప్రభాత సేవలో భాగంగా మహాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం ఉదయం 10గంటలకు లక్ష్మీ అమ్మవారి ఆస్థాన మండపము నందు అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండూరావు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి, శ్రీ సుదర్శన చక్రానికి పసుపు, కుంకుమ

మిగతా 4లో

## ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా అనునిత్యం
# అప్రమత్తంగా ఉండాలి



▸▸ మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు పెట్టే వారికి షాడో పార్టీల ఏర్పాటు చేయడం, వారి నడవడికలను ఇంటెలిజెన్స్ ఏర్పాటు చేసుకొని ముందుగానే ట్రాక్ చేయాలన్నారు. లా అండ్ ఆర్డర్ అమలులో భాగంగా బైండోవర్స్, రౌడీషీటర్లపై దృష్టి పెట్టాలని, 133, 144 సెక్షన్ అమలు పకడ్బందీగా చేయాలని, ఫైర్ క్రాకర్ల తయారీ, అమ్మకం, కొనుగోలు మరియు వినియోగం మరియు ఫైర్ క్రాకర్ల రవాణాపై నిషేధం చేపట్టాలని, నియోజకవర్గాల స్థాయిలో శాంతిభద్రతల కమిటీ మీటింగ్ లు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బైండోవర్లపై రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బైండోవర్లు చేసిన వారు మళ్లీ వచ్చి హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు, తర్వాత హింసాత్మక ఘటనలకు పాల్పడి కేసులను నమోదు చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు అంతా కష్టపడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ కౌంటింగ్ దృష్ట్యా అత్యంత పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. లా అండ్ ఆర్డర్ అమలులో భాగంగా పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నామని, అవసరమైన పెట్రోలింగ్ వాహనాలను సమకూర్చాలన్నారు. శాంతిభద్రతల కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్లను నియమించాలన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో నగరంలో ఏర్పాటు చేస్తున్న 225 సిసిటీవీ కెమెరాలను ఒకటో తేదీలోపు ఏర్పాటు చేయడం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని లాడ్జిలు, కమ్యూనిటీ హాల్ లను ఎవరికి పడితే వారికి ఇవ్వరాదని, ఫ్యామిలీ లకు మాత్రమే ఇవ్వాలని, ఎవరికైనా ఇచ్చినా వివరాలను నమోదు చేసుకోవాలని యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఇబ్బందులు పెట్టే వారికి ఏర్పాటు చేసే షాడో పార్టీల కోసం వీఆర్వో, వీఆర్ఏలను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణ కుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరాలు 14వ రోజు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం 14వ రోజు శిక్షణలో భాగంగా శిక్షకులు సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధర్ చేత చిత్రలేఖనంలో మెలకువలను నేర్పించడమైనది. మరో శిక్షకులు సిరాజుద్దీన్ ద్వారా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ గురించి బోధించడం జరిగింది. డాన్స్ మాస్టర్ రమేష్ ద్వారా పిల్లలకు డాన్స్ లో మెలకువలు నేర్పించడం అయినది. పిల్లల ఉత్సాహం కోసం క్యారం బోర్డు, చెస్ ఆడించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి.రాము రికార్డ్ అసిస్టెంట్, పాఠకులు పాల్గొన్నారు.

## గొర్రెలకు పొట్టజలగ, చిటుక వ్యాధులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంనకు చెందిన బోయ కెంచరాముడు మరియు ఇతరులకు చెందిన గొర్రెలు అకస్మాత్తుగా అస్వస్థతకు గురై 20గొర్రెలు నిస్సత్తువగా, నీరసంగా ఉండడంతో గొర్రెల కాపరి సమాచారం అందుకున్న పశు వైద్య సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అనారోగ్యంగా ఉన్న గొర్రెలకు వైద్య పరీక్షలు చేసి అత్యవసర వైద్యం అందించి, ఉచితంగా మూడు రోజులకు సరిపోవు డోసూ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. అప్పటికే వ్యాధి తీవ్రతరమై ఒక గొర్రె మరణించినది. దానికి శవ పరీక్ష నిర్వహించి, పొట్టజలగ వ్యాధి మరియు చిటుక వ్యాధితో మరణించినదని నిర్ధారించడం జరిగింది. ఈ వ్యాధి ఎటువంటి వ్యాధి లక్షణాలు లేకుండా కొన్నిసార్లు ఆకస్మిక మరణాలు సంభవించే ప్రమాదం ఉంది కనుక జాగ్రత్త పడాల్సిందిగా గొర్రెల కాపరులకు సలహా ఇచ్చారు. కనుక గొర్రెల కాపర్లు మొదట



జలగ నివారణ మందులు త్రాగించుకున్నచో, తర్వాత చిటుక వ్యాధి నివారణ టీకాలు వేస్తామని ఈ సందర్భంగా బెలుగుప్ప పశువైద్యాధికారి డాక్టర్ ఏ రమేష్ గొర్రెల కాపరులకు తెలియజేశారు. మండలంలో ఉన్న ఇతర గొర్రెలు కాపర్లు కూడా ఈ విషయాన్ని గమనించి జాగ్రత్తపడవలసిందిగా సూచించారు.

## ఘనంగా యల్లమ్మదేవి
# 8వ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని పాతవూరులో గల బంగారు వీధిలో వెలసిన శ్రీ బంగారు యల్లమ్మదేవి 8వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఉదయం నుంచి విశేష పూజలందించారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, కలశస్థాపన గణపతి పూజ, పంచామృత అభిషేకాలు, అలంకార పూజ అష్టోత్తర శతనామావలి పూజలు ఆలయ అర్చకులు సర్వేశ్వరాచారి నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మహా మంగళ హారతి, తీర్థప్రసాదం అందజేశారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం 6.30 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టామన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సలహాదారులు కిశోర్ కుమార్, ఆలయ కమిటీ కోశాధికారి రవీంద్రాచారి, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌బాబు



## ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు సహకరించండి

### రాజకీయ ప్రతినిధులు, ఏజెంట్లతో రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్ణీత సమయానికి పూర్తిచేసేలా పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు సహకరించాలని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ కోరారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, వారి ఏజెంట్లతో రిటర్నింగ్ అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేతన్ గార్గ్ మాట్లాడుతూ పటిష్ట భద్రత ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు చేపడుతున్నామని తెలిపారు. రాజకీయ ప్రతినిధులు, ఏజెంట్లు లెక్కింపు రోజు అనుసరించాల్సిన నియమ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. కౌంటింగ్‌కు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని, అలాంటి వారిని హాలు నుండి వెలుపలికి పంపించే అధికారం రిటర్నింగ్ అధికారికి ఉంటుందని గుర్తు చేశారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు పూర్తి చేయడానికి అందరి సహకారం అవసరమన్న విషయాన్ని మీరు పార్టీలు గుర్తించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, విజయవం తంగా నిర్వహించినందుకు రిటర్నింగ్ అధికారి కి, ఎన్నికల సిబ్బందికి రాజకీయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ కు అన్ని విధాల సహకరించిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ శ్రీనివాసులు, రాజకీయ ప్రతినిధులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## కౌంటింగ్ వేళ రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలు పాటించాలి - సీఐ



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఓట్లు లెక్కింపు కార్యక్రమం జూన్ 4న జరుగుతుందని, గెలుపు ఓటములు సహజమని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ కొండారెడ్డి హెచ్చరించారు. గురువారం సాయి ఆరామం అతిథి గృహంలో ఉదయం, సాయంత్రం వైసిపి, టిడిపి నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎక్కడ విజయోత్సవ సంబరాలు కు అనుమతి లేదని, బాణసంచా కాల్చడం నిషేధమన్నారు. అలాగే జూన్ 4న పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటుందని సమావేశాలు ర్యాలీలకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ సందర్భంగా గొడవలు పడితే వారిపై రౌడీషీట్ బనాయించి జిల్లా బహిష్కరణ కు గురవుతారన్నారు. అలాగే మండలంలో కేంద్ర సాయుధ బలగాలు మోహరింపబ డతాయన్నారు. ముఖ్యమైన క్రీడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 2 కిలోమీటర్లులో ఎవరికి అనుమతి ఉండదన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక, మానసిక దివ్యాంగుల పిల్లల గుర్తింపు సర్వే



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 0-18 సంవత్సరాల శారీరక, మానసిక దివ్యాంగులను సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఐఈఆర్పి లు లక్ష్మీనారాయణ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, గుర్తింపు సర్వే చేస్తున్నట్లు మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ తెలిపారు అనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో శారీరక, మానసిక దివ్యాంగులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు చర్యలు తీసుకుంటామన్నారు అలాగే కాళ్లు చేతులు సచ్చుబడిన, మాటలు సరిగా రాని వారికి దివ్యాంగుల పిల్లలకు ప్రతి మంగళవారం భవిత సెంటర్ (బెలుగుప్ప ఎంపీపీఎస్ ప్రధాన పాఠశాల నందు) ఉచితంగా ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు భవిత కేంద్రాలను దివ్యాంగుల పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సర్వే మే 4వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహిస్తామని ఇప్పటికే 25 మంది దివ్యాంగుల పిల్లలను గుర్తించడం జరిగిందని తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్రగాయాలు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం పులకుంట వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో రాయదుర్గం నుంచి బీటీపీ గ్రామానికి విద్యుత్ స్తంభాలు ట్రాక్టర్లో వేసుకొని వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో డ్రైవర్ గొల్ల క్యాతప్ప, వీరేశ్ ట్రాక్టర్ ఇంజన్ వద్ద సీటులో ఇరుక్కుపోయారు. స్థానికులు గమనించి అతి కష్టం మీద బయటకు తీసి 108కు సమాచారమిచ్చారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు : జిల్లా కార్యదర్శి



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని గ్రంథాలయాల ఉమ్మడి జిల్లాల కార్యదర్శి రమ పేర్కొన్నారు. గురువారం ఆమె పట్టణంలో గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవి శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులచే పుస్తకాలు చదివించారు. అర్థం కాని విషయాలను ఆమె బోధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని అలాగే గ్రంథాలయ సభ్యుల సంఖ్య పెంచుకోవాలని గ్రంథాలయ అధికారి ఆంజనేయులుకు సూచించారు. పుస్తకాలు కొరత లేకుండా తమ దృష్టికి తెస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథాలయాలు సరస్వతి నిలయంగా భావించి విద్యార్థులు, సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి సెలవులలో వృథాగా కాలం గడపకుండా విద్యార్థులు పుస్తక పఠనం వల్ల వారికి విజ్ఞానం పెరుగుతుందన్నారు. అనంతరం గ్రంథాలయానికి మున్సిపల్ కార్యాలయం నుంచి రావలసిన బాకీ సెస్ గురించి మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో చర్చించారు. త్వరలోనే సెస్ రూపే వచ్చే డబ్బులు గ్రంథాలయానికి విడుదల చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

## 'రక్తదాత ప్రాణదాత తరలిరా' అంటూ జనవిజ్ఞాన వేదిక పిలుపు మేరకు రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

**రక్తదానం చేయండి అదే ప్రాణదానం అవుతుంది : రక్తదాన కార్యవర్గ సభ్యులు వీరన్న**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. గురువారం ఉదయం 9గంటలకు శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. రాయదుర్గం జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఈరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచె లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో యువకులు, స్వచ్ఛంద సంస్థలు తరలివచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ శిబిరంలో 116 మంది దాతలు రక్తాన్ని స్థానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సమావేశానికి మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తరిమేల అమర్నాథ్ రెడ్డి, సలీం, మాలిక్, జనవిజ్ఞాన జిల్లా కార్యదర్శి కించే లక్ష్మీనారాయణ, డాక్టర్లు రమేష్, బాలాజీ నాయక్, సందేశ్ రామ్ కిషోర్, రాయదుర్గం అధ్యక్ష కార్యదర్శులు ఈరన్న, జగదీష్ గుమ్మగట్ట అధ్యక్షులు మాతేష్, అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. రక్త సేకరణకు అనంతపురం బ్లడ్ బ్యాంక్ మరియు బళ్ళారి విన్స్ బ్లడ్ బ్యాంక్ వారు హాజరయ్యారు. వడ్డే దుర్గేష్, గోవిందు, ఎర్రిస్వామి, గోవిందు, ఎర్రి స్వామి అమ్మ నూరుల, ఆర్థిక సాయం అందించారు.

## అనుమతులు లేని ఎరువులు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏవో శుభకర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండలంలో ఎరువుల దుకాణాల యజమానులు పురుగు మందులు, ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శుభకర్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని భవాని, అభయాంజనేయ ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల క్రయవిక్రయాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఆదికృత డీలరు ద్వారా తెచ్చుకున్న విత్తనాలు మాత్రమే అమ్మాలని, లేనిపక్షంలో అలాంటి దుకాణాల లైసెన్సుల రద్దుకు ప్రతిపాదిస్తామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయాలు జరపాలని సూచించారు. అధిక ధరలకు అమ్మి రైతులను మోసగిస్తే చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దుకాణాల నిల్వల్లో నమోదైన అమ్మకాలకు, క్షేత్ర స్థాయిలో వారి గోడౌన్ల లో ఉన్న నిల్వలకు ఎలాంటి తేడాలు లేకుండా అమ్మకాలు జరపాలని తెలిపారు. ప్రతి రైతు తమరు తీసుకున్న వస్తువుకు అవసరమైన బిల్లును పొందాలని, బిల్లులు ఇవ్వడానికి నిరాకరించిన ఎరువుల దుకాణాల వివరాలను వ్యవసాయ అధికారులకు సమర్పిస్తే అలాంటి వారిపై సత్వర చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శుభకర్ అవగాహన కల్పించారు.

## బోసిపోయిన కదిరి పట్టణం

**కదిరి, మేజర్ న్యూస్:** రెండు రోజులుగా మళ్లీ ఉష్ణోగ్రతలు పెరగ డంతో పట్టణవాసులు ఇళ్ల నుండి బయటకు రావడానికి భయప డ్డారు. ఇటీవల వర్షాలు పడడంతో కాస్త ఉప శమనం పొందిన పట్టణ వాసులు గత రెండు రోజులుగా ఎండలు మళ్లీ ఎక్కువగా కాయడంతో పట్టణవాసులు ఇళ్లకే పరిమితం కావాల్సి వచ్చింది. దీనితో రోడ్లన్నీ బోసిపోయా యి. సాయంత్రం నాలు గు గంటల వరకు ఎండ విపరీతంగా కావ డంతో ప్రజలు రోడ్లపైకి రావడానికి అయిష్టత చూపారు. వ్యాపారుల సైతం ఎండ వేడిమిటి తాళలేక నీడకు చేరుకొని సేద తీరారు. మరో రెండు రోజులు పాటు ఇలాగే ఎండలు కొనసాగుతాయని వాతావరణ శాఖ చెప్పడంతో ప్రజలు ముందు చూపుగా ఇళ్లకే పరిమితం అవుతున్నారు. వర్షాలు కురిస్తే గాని ఎండలు తగ్గవని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.



# కౌంటింగ్‌కు..కౌంట్ డౌన్

›› మొదటి పేజీ తరువాయి

భారీ ఎత్తున పందాలు కాస్తున్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నేతలు పెద్ద ఎత్తున పందాలు చేశారు. అయితే ఈసారి సీన్ రివర్స్ అయింది. బెట్టింగ్ అంతా వన్ సైడ్ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అది కూడా కూటమి అధికారంలోకి వస్తుందంటూ పందాలు కాస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. కొందరు వైసీపీ నేతలు కూడా కూటమి అధికారంలోకి వస్తుందని బెట్టింగులు కట్టడం ఇక్కడ విశేషం. ఈ బెట్టింగ్లో ఎలాగైనా గెలిచి పోగొట్టుకున్న డబ్బులను ఎలాగైనా ప్రోగు చేసుకోవాలన్న ఆత్రుతతో కొందరు వైసిపి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.

**హెూ రా హెూరీగా సాగిన ఎన్నికలు..**

ఈసారి జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలు ఓరావూరిగా సాగాయి. టిడిపి కూటమి వైసిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని డి అంటే డి అనే లాగా తలపడ్డాయి. ఎన్నికలు ఇరువురికి డూ ఆర్ డై గా మారడంతో గోదావరి ప్రచారంతో పాటు పోలింగ్ మేనేజ్మెంట్ లోను పోటీపడ్డారు. అయితే పోలింగ్కు కౌంటింగ్ కు 21 రోజుల వ్యవధి ఉండడంతో గెలుపోటములపై రకరకాల అంజనాలు వేసుకుంటూ కౌంటింగ్ రోజు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉందని టిడిపి నాయకత్వం గెలుపు పై ధీమాగా ఉండగా .. వైసిపి నాయకత్వానికి మాత్రం నవరత్నాలు గెలిపిస్తాయని నమ్మకం పెట్టుకుంది. ముఖ్యంగా వృద్ధులు మహిళల ఓట్లు పడతాయని భావిస్తోంది. అయితే టిడిపి కూడా సూపర్ సిక్స్ పథకాలు జనాల్లోకి వెళ్లడంతో అన్ని వర్గాల ఓట్లు పడతాయని పూర్తి నమ్మకంతో ఎన్నికల బరిలో నిలిచిందని చెప్పొచ్చు. రాష్ట్రంలో కొన్నిచోట్ల త్రిముఖ పోటీ కూడా లేకపోలేదు. కడప వంటి పార్లమెంటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా షర్మిల పోటీ చేయడంతో అక్కడ ముక్కోన పోటీ నెలకొంది. ముక్కోన పోటీలో ఎవరు గెలుస్తారు అన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ముస్లింలు క్రిస్టియన్లు యువత వృద్ధులు రైతులు మహిళా ఓటర్లు ఎటువైపు మొగ్గుచూ పారిన దానిపై ఎక్కువగా రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

**హెూరా హెూరీ పందాలు..**

ఎన్నికలు హెూరా హెూరీ సాగడంతో అంబేద్కర్కి గెలుపోవటంలతో పాటు రాష్ట్రంలో ప్రభుత్వము ఏర్పాటు పై జోరుగా పందాలు కాస్తున్నారు. జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చే పార్టీ ఎన్ని సీట్లు కైవాసం చేసుకుంటుంది. ఇలా రకరకాలుగా పందాలు కాస్తున్నారు. గతంలో ఎన్నికల పందాలు అంటే పెద్ద పెద్ద రాజకీయ నాయకులే కాసేవారు అయితే ఇప్పుడు క్రికెట్ బెట్టింగ్ సర్వసాధారణమైపోవడంతో ఎన్నికలు బెట్టింగ్ కూడా ఐపీఎల్ తలపిస్తోంది 10000 మొదలుకొని రూ అయిదు కోట్ల వరకు పందాలు కాస్తున్నారు ఈ నేపథ్యంలో జిల్లాలో తాడిపత్రి ధర్మవరం మడకశిర కదిరి హిందూపురం తదితర అసెంబ్లీ స్థానాలపై పెద్ద ఎత్తున బెట్టింగ్ సాగుతోందని సమాచారం. ముఖ్యంగా కదిరి పుట్టపర్తి పెనుగొండ తదితర నియోజకవర్గం పై పెద్ద ఎత్తున బెట్టింగ్ కాసినట్టు తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వస్తుందని వైసిపి నాయకులు కూడా పందాలు కాయడం ఇక్కడ ప్రత్యేకను సంతరించుకుంటుంది. ధర్మవరంలో వైసీపీ చంద్రబాబు వ్యక్తి అయితే ఎగ్జిట్ పోల్ లో వైసీపీకే అధికారం అంటూ చెబుతున్న కూటమి గెలుస్తుందని తాను పందెం కాయడానికి సిద్ధమంటూ ముందుకు రావడం ఇక్కడ చర్చనీయాంసంగా మారింది. ఇక్కడ లక్ష కు 70 వేల చొప్పున పందాలు సాగుతున్నాయి. ఉదాహరణకు వైసిపి గెలుస్తుందని 70 వేలు ఇస్తే టిడిపి కూటమి గెలుస్తుందని లక్ష రూపాయలు ఇస్తామంటూ పందాలు కాస్తున్నారు. అయినప్పటికీ వైసీపీ తరఫున పందాలు కాయడానికి ఆలోచించే పరిస్థితికి వస్తున్నారు. పందెం కాసే వ్యక్తులు మధ్యవర్తి దగ్గర ఆ మొత్తాన్ని పెట్టారు. ఎవరు గెలిచిన మధ్యవర్తికి మాత్రం 10% కమిషన్ ఇవ్వాలనే నిబంధన పెట్టుకున్నారు.

**వైసిపి మేకపోతు గాంభీర్యం..**

మళ్ళీ జగనే అధికారం చేపడతాడని వైసిపి మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తోంది. మహిళలు వృద్ధులు, జగన్ కే ఓటు వేశారని మళ్ళీ జగనే సీఎం కావడం తత్యము అంటూ చెబుతున్నారు. జూన్ 9న వైజాగ్ లో ప్రమాణస్వీకారం అంటూ లాడ్జిలన్నీ ఫుల్ అయ్యాయి అంటూ వైసీపీ సోషల్ మీడియా ఫేక్ ప్రచారంతో అదరగొడుతోంది. అయితే అంత సీను లేదని ఖాళీగా ఉన్నాయని పలువురు వారి ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొడుతున్నారు. ఇక టిడిపి సోషల్ మీడియా కూడా కడప నుంచి వైజాగ్ ప్రత్యేక విమానం అంటూ వైసీపీపై వ్యంగ్య పోస్టులు పెడుతున్నారు. ఇక కడప నుంచి 7 ,8 తేదీల్లో వైజాగ్ కు వచ్చే బస్సు టికెట్ అన్నీ ఖాళీగా ఉన్నాయని వ్యంగంగా పోస్టులు పెట్టుకు వస్తున్నారు.

**ఎగ్జిట్ పోల్స్ కోసం ఎదురుచూపులు..**

చివరి ఎన్నికలు జూన్ ఒకటో తేదీ వరకు ఉండడంతో ఎగ్జిట్ పోల్స్ నిషేధం విధించింది. ఒకటో తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు ఉన్నందువల్ల 6:30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయవచ్చని ఈసీ ఆదేశాలు ఇచ్చింది. దీంతో అందరూ పోలింగ్కు మూడు రోజుల ముందు వచ్చే ఎగ్జిట్ పోల్స్ కోసం ఎదురుచూస్తున్నారు .ఇప్పటికే సోషల్ మీడియాలో పలానా సర్వే సంస్థ సర్వే అంటూ సోషల్ మీడియాలో వదులుతున్నారు. అయితే అధికారికంగా ఏ సంస్థ కూడా ప్రకటించలేదు. దీంతో ఒకటో తేదీ సాయంత్రం విడుదల చేసే ఎగ్జిట్ పోల్స్ కోసం జనం ఎదురుచూస్తున్నారు.

**బెట్టింగ్ వన్ సైడే..**

ఉమ్మడి అనంత జిల్లాలో ఏ ఎన్నికలు జరిగినా వైసీపీ పక్కన పెద్ద ఎత్తున పందాలు కాసేవారు. అయితే ఈసారి సీన్ రివర్స్ అయింది .కూటమి పక్కనే ఎక్కువగా బెట్టింగ్ జరుగుతుండడం విశేషంగా చెప్పుకోవచ్చు. వైసీపీ నేతలు కూడా టిడిపి కూటమి వైపే పందాలు కాస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తుందని ఒకటిన్నర రూపాయికి ఒక రూపాయి చొప్పున ఇస్తే చాలు అంటూ టిడిపి వాళ్ళు సవాల్ విసిరినట్లు తెలుస్తోంది. ఈ సవాలను స్వీకరించడానికి వైసీపీ తరఫున ముందుకు రావడానికి ససేమిరా అనే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వైసీపీ తరపున పందాలు కాసే వారే కరువయ్యారు. ఇక ఇప్పటికే సోషల్ మీడియాలో రోజుకో సర్వేను వదులుతున్నారు. ఇక గ్రౌండ్ లెవెల్ లో అంచనా వేసి పంద్యాలు కాస్తున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థిత్వాలపై బెట్టింగ్ జోరు కొనసాగుతోంది. కడప పార్లమెంటుపై బాగా పెట్టింది జరుగుతున్నట్లు తెలుస్తోంది. షర్మిల గెలుస్తుందా ఆమె ఎఫెక్ట్ ఎలా ఉంటుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి అవినాష్ ఎన్ని ఓట్లు వస్తాయి గెలిస్తే ఎంత మెజార్టీ వస్తుంది వీరిద్దరి మధ్యన భూపేష్ రెడ్డి గెలుస్తాడా ఎంత మెజార్టీ అన్న దానిపై జోరుగా బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పందాలపై సత్యసాయి జిల్లాలోని తాడిమర్రి ముదిగుబ్బ మండలాల్లో అభ్యర్థి కడప జిల్లాలోని అభ్యర్థుల విజయంలో పందాలు కాసినట్లు తెలుస్తోంది. అనంత ఉమ్మడి జిల్లాలోని హిందూపురం ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బీకే పార్థసారథి గెలుపు దిశలో ఉండగా వైసీపీలో డీల పడిపోయింది. ఇక్కడ వైసిపి అభ్యర్థి శాంతమ్మ గెలుస్తుందని పందెం కాయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. అదేవిధంగా అనంతపురం ఎంపీ అభ్యర్థిగా కూడా శంకర్నారాయణ విజయం సాధిస్తాడని ఎవరు పందానికి ముందుకు రాకపోవడం చూస్తుంటే ఉమ్మడి అనంత జిల్లాలోని రెండు ఎంపీ సీట్లు టిడిపి ఖాతాలోకి పడే అవకాశం లేకపోలేదు. ఎమ్మెల్యే అభ్యర్థుల విషయానికొస్తే అనంతపురం గుంతకల్, కళ్యాణ్ దుర్గం, మడకశిర, కదిరి తదితర నియోజకవర్గాల్లో బెట్టింగ్ కొనసాగుతుండగా ధర్మవరంలో మాత్రం బెట్టింగులకు కూటమి ఆ భ్యర్థులు ముందుకు రాకపోవడంతో ఇక్కడ పందాలు నామమాత్రంగానే కొనసాగాయి. ధర్మవరం పట్టణంలో మాత్రమే వైసీపీకి 10000 మెజార్టీ వస్తుందని ఆ పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ భర్త దాదాపు 30 లక్షలు పందెం కాసినట్లు తెలుస్తోంది. దీనిపై కూటమి తరపున పందెం కోవడానికి పోటీపడుతుండడం విశేషం. ఇక్కడ పోటీ నువ్వా నేనా అన్నట్లు సాగుతుండడంతో అభ్యర్థి గెలుపు పై ఎవరు ముందు రాకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## ఐ సెట్ లో 4,9 ర్యాంకులు సాధించిన అనంత విద్యార్థులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఐ సెట్ ఫలితాలు అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి



చైర్మన్ హేమ చంద్రా రెడ్డి, ఎస్కేయూ ఉపకులపతి లు ఐ సెట్ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 44,447 మంది ఐసెట్‌కు హాజరుకాగా.. 42,984మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. ఈ ఐసెట్లో అనంతపురం జిల్లాకు చెందిన కడపన గణేశ్ కుమార్ రెడ్డి నాలుగో ర్యాంక్, దవనబోయన వెంకటేశ్ తొమ్మిదవ ర్యాంకు సాధించారు.

**CHANGE OF NAME**

I, KADIRI MOHAMMED KHALID S/o KADIRI AMEER SAHIB, R/o Door No. 9- 88-3, NANADARGA STRET, KADIRI Town, Kadiri Mandal, Sri Satya Sai District, A.P. herewith declare that I am changed my name as KHADRI MOHAMMED KHALID S/O KHADRI AMEER SAHIB, as per my Aadhar Card No. 3622 3038 3276 and also as per my Educational Certificates. Please concern my name as **KHADRI MOHAMMED KHALID S/o KHADRI AMEER SAHIB** (New Name) from KADIRI MOHAMMED KHALID S/O KADIRI AMEER SAHIB (Old Name). Henceforth, I am being called as **"KHADRI MOHAMMED KHALID S/O KHADRI AMEER SAHIB"** for all purposes.

### ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర సంఘంలో

# అనంతపురానికి దక్కిన ప్రాధాన్యం...





**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం కృష్ణ జిల్లా గుడివాడలో జరిగింది. ఈ కార్యక్రమంలో అనంత పురం జిల్లా శాఖ పక్షాన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జరిగిన రాష్ట్ర శాఖ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలో జిల్లా నుండి నిరంతరం ఉపాధ్యాయ సమస్యల సాధనకు కృషిచేయడంతో పాటు,సంఘ నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన ఎం.వెంకటసుబ్బయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గా,యు. మహమ్మద్ రఫీక్ రాష్ట్ర కార్యదర్శిగా,ఐపీయా కమిటీ సభ్యులుగా కె. హెచ్.వి.సత్య ప్రసాద్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామా నాయక్,శ్రీనివాస్ నాయక్, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేశారు.



# ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదల...

**90.41 శాతం ఉత్తీర్ణత...**

**93.34 శాతంతో హవా చాటిన విద్యార్థినిలు...**

**పటిష్ట నిర్వహణ పట్ల ఏపీ ఈసెట్ చైర్మన్ ఆచార్య శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తిని అభినందించిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి**

**పాస్వర్డ్ apeset#@#24**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం, ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించిన ఏపీ ఈసెట్ ఫలితాలను మంగళవారం జేఎన్టీయూఏ పరిపాలన భవనంలో విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్ర రెడ్డి, ఏపీ ఈసెట్ చైర్మన్ ఆచార్య శ్రీనివాసరావు, కన్వీనర్ ఆచార్య భానుమూర్తి హాజరై ఫలితాలను వెల్లడించారు. మొత్తం 14 స్ట్రీమ్స్ లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు రెండు సెషన్స్ లో ఎంతో పకడ్బందీగా నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏపీ సెట్ చైర్మన్ ఆచార్య శ్రీనివాస్ రావు ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహణ పట్ల అధికారులు సిబ్బందికి సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఫైనల్ 'కీ' అనంతరం ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 37,767 మంది దరఖాస్తు చేసుకోగా 36,369 మంది పరీక్షకు హాజరుకాగా 32,881 మంది క్వాలిఫై కావడంతో 90.41 శాతం ఉత్తీర్ణత నమోదయింది. అబ్బాయిలు 89.35 శాతం ఉత్తీర్ణత సాధించగా.. అమ్మాయిలు 93.34 శాతం పాస్ కావడంతో పై చేయి సాధించారు. పరీక్షలు నిర్వహించిన అనతి కాలంలోనే ఫలితాల విడుదల కు విశేష కృషిచేసి, ఏపీ ఈసెట్ ను విజయవంతం చేసిన ఏపీ ఈసెట్ చైర్మన్ ఆచార్య శ్రీనివాసరావు, కన్వీనర్ ఆచార్య భానుమూర్తిలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్ర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఫలితాల కోసం వెబ్సైట్ పాస్వర్డ్ apeset#@#24 విడుదల చేశారు.

# డ్రై ఫ్రూట్స్ అలంకరణలో శ్రీ నెట్టికంటి అంజన్న



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం దక్షిణాది హనుమాన్ జయంతి మహోత్స వములలో భాగంగా మూడవరోజు డ్రై ఫ్రూట్స్ అలంకరణలో శ్రీ స్వామి వారు మరియు యాగశాల నందు ఉదయం 8:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుందరకాండ, మన్యుసూక్త, వేద పారాయణములు, శ్రీరామ ఆంజనేయ, మూల మంత్ర జపములు, సుందరకాండ, మన్యు సూక్త హోమాలు, మరియు సాయంత్రం 4:30 నిమిషాలు నుండి రాత్రి 8:30 వరకు శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవమూర్తికి సింధూరంతో లక్షార్చన కార్యక్రమం నిర్వహించ బడింది. యాగశాల నందు సాయంకాల ఆరాధనలు, సుందరకాండ, మన్యుసూక్త వేద పారాయణములు, హోమములు, శ్రీ శ్రీరామ ఆంజనేయ మూల మంత్ర జపములు, హారతి, వేద గోష్టి, తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, వేద పండితులు, అర్చకులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.





# కోరిన కోరికలు తీర్చే ముత్యాలమ్మ

▸▸ మొదటి పేజీ తరువాయి

వివిధ జబ్బులతో బాధపడుతున్న ప్రజలు ఆరోగ్యాలను నయం చేశారని భక్తులు పేర్కొంటున్నారు. అలాగే అమ్మవారి చల్లని ఆశీసులతో ఉద్యోగ రంగాల్లో ఎందరో స్థిరపడ్డారు. ఎందరో భక్తుల ఆరోగ్యాన్ని బాగుచేసిన అమ్మవారు ప్రజల ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. నమ్మిన వారికి అమ్మవారు అండగా నిలుస్తున్నారు. శుక్ర ఆది మంగళ వారాల్లో వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొంటున్నారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర విశేష పూజలు నిర్వహిస్తారు . చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చినభక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకుంటారు . భక్తులు మనస్సులోరిక కోరుకుని అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి పూజల్లో పాల్గొని వెళ్లి తమ కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు పేర్కొంటున్నారు. సమస్యలు ఉన్నవారు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొంటున్నారు. వారి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక విశేష పూజలు నిర్వహిస్తారు. అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆలయంలో పూజలు నిర్వహించాల్సిన భక్తులు ఆలయ ప్రధాన పూజారి గంగరాజు స్వామి సంప్రదించవచ్చు.

అమ్మవారి దేవాలయానికి భక్తులు చెల్లించిన మొక్కలతో దినదిన అభివృద్ధి చెందుతుంది ఈ విరాళాలతో ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన పూజారి గంగరాజు స్వామి తెలిపారు.

### ప్రతి ఒక్కరు అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలి

గంగరాజుస్వామి, ముత్యాలమ్మవ్వ ఆలయ ప్రధాన పూజారి ముత్యాల మ్మవ్వ వారి ఆలయానికి పూజారిగా ఉండడం సంతోషంగా ఉంది. అమ్మవారి ఆశీస్సులు ఉన్నంతవరకు అమ్మవారికి సేవ చేసుకుంటాను. ఆలయానికి వచ్చే భక్తులకు అమ్మవారు దివ్యదృష్టితో వారి సమస్యలను పరిష్కరిస్తాను . అమ్మవారికి వేల సంఖ్యలో భక్తులు ఉన్నారు. ఎల్లప్పుడు వారికి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉంటాయి. అమ్మవారిని తలుచుకొని పనులు మొదలు పెడితే విజయాలు పొందుతారన్నారు.

### జూన్ 18వ తేదీ ముత్యాలమ్మ దేవి దేవర మహోత్సవం విజయవంతం చేయండి

ప్రతి ఏడాది దేవర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటూ వస్తున్నారు. అలాగే ఈ ఏడాది కూడా జూన్ 18న ముత్యాలమ్మ తల్లి దేవర అంగరంగ వైభవంగా దేవర కార్యక్రమ ములు నిర్వహిస్తు న్నట్లు.. ఆలయ ప్రధాన పూజారి గంగరాజు స్వామి తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి మాట్లాడుతూ... వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. దేవర ఉత్సవంలో పాల్గొనే భక్తులకు తాగునీరు, వసతి, భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దేవర ఉత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆహ్వానించి దేవర మహోత్స వాన్ని విజయవంతం చేయాలని ప్రధాన పూజారి గంగరాజు తెలిపారు.



# రెవెన్యూ "దొంగ" లెక్కలు చెరువు మాయం



చదును చేసిన చెరువు



బ్రాహ్మణపల్లి చెరువుకు సంబంధించిన మ్యాప్

▸▸ మొదటి పేజీ తరువాయి

రాయలనాటి నుండి చక్కగా తవ్వి దాదాపు 200 ఎకరాల మాగాణికి ఆసరా మరియు నీటి నిల్వ ఉన్న కారణంగా దాదాపు 10 కిలోమీటర్లు బోర్లు, బావులలో నీరు చేరడం, నిండడం, రైతులకు, సమాజానికి, ప్రకృతికి, పశుపక్షి సముదాయాలకు నీటి వనరుగా వుంటూ ప్రసిద్ధి చెందిన బ్రాహ్మణపల్లి ఈనాం ఎస్టేట్ చెరువు ఇప్పుడు రెవెన్యూ లెక్కలలో భూమి మీద మాయమైనది. రియల్ వ్యాపారాలతో రూ.కోట్లు సంపాదించవలనన్న పేరాశతో అగ్రవర్ణాలకు చెందిన రెండు కులాలు దాదాపు 40 సంవత్సరము లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాని నడిపిస్తున్నామని చెప్పుకుంటున్న ఆ ఇద్దరు రూ. కోట్లకు పడగెత్తినారు, రాజకీయ పలుకుబడి జిల్లా రెవెన్యూ, ఇతర యంత్రాంగం జిల్లా స్థాయి కోర్టు యంత్రాగాన్ని, వశపరుచుకొని ఎంతమంది ఎన్ని విధాలుగా ఆక్షేపణలు చేసినా, వాటిని త్రోసిపుచ్చినట్లు చేసి ప్రముఖ పత్రికలను వారికి అనుకూలం చేసుకొని బ్రాహ్మణపల్లి చెరువు రూపు రేఖలనే మార్చేశారు.

### 1964- 74 రికార్డులకు చెదలు

ఈ బ్రాహ్మణపల్లి చెరువు 1964 నుండి 1974 లో జిల్లా సర్వే అధికారులు, రాష్ట్ర అధికార సర్వే ఆదేశాల మేరకు సర్వే చేయించి, బ్రాహ్మణపల్లి చెరువును సర్వే రికార్డులలో నమోదు చేసినారు. చెరువు , కాలువలు, తూములు, చెరువుకట్ట, నీటి నివాస స్థానాన్ని దాదాపు 200 ఎకరములుగా రికార్డు వున్నది. ఆంధ్రప్రదేశ్ ఎస్టేట్ అబాలిషన్ , రైతు వారి పట్టా మంజూరు చట్టం 1948 ప్రకారం ప్రభుత్వ రికార్డులలో ప్రభుత్వ ఆస్తిగా గుర్తించబడి, ఇతరులెవ్వరికి ఈ ఆస్తిపై హక్కు అనుభవం లేనట్టు, సెటిల్‌మెంట్ రికార్డులలో నమోదు కాబడినది. నీటి వనరులు, రస్తాలు ప్రభుత్వ పోరంబోకులు, ప్రజా వినియోగ భూములను ఎస్టేట్ చట్టం క్రింద పూర్తిగా నిషేదించబడి, అవి అన్ని జిల్లా కలెక్టరు మరియు జాయింట్ కలెక్టరు ఆధీనంలో వుండవలసినవి. అనంతపు రము జిల్లాలో ఈనాం ఎస్టేట్లు వున్నాయి. వాటిలో వున్న చెరువులు ఇప్పుడు ప్రభుత్వ సంరక్షణలో వుండి రైతుల బాగోగులకు దోహదం చేస్తున్నాయి. వాటికి భిన్నంగా ఒక బ్రహ్మణపల్లి పురాతన చెరువు కేవలం రెండు అగ్రవర్ణాల ఆధిపత్యం, అధికార దుర్వినియోగం, ప్రకృతి వనరులను విధ్వంసం చేయుటకు వలపన్ని జిల్లా రెవెన్యూ యంత్రాంగం, జిల్లా కోర్టులలో యంత్రాగాన్ని లోబర్చుకొని, చెరువుకు రూపురేఖలు లేకుండా చేసిన ఘనత మన ఆంధ్రప్రదేశ్ చరిత్రకు తీరని కళంకం, దాదాపు 6 సంవత్సరములుగా కొందరు సీనియర్ న్యాయవాదులు జిల్లా కలెక్టరుకు, జాయింట్ కలెక్టరు కు సమర్పించుకొన్న అర్జీలను ఆయా నాయకులు వారి వారి పలుకుబడితో బుట్టదాఖలు చేశారని తెలిసింది. విచారణ జరుపుతామని చెప్పడమే తప్ప ఆచరణకు ఏ ఐఏఎస్ అధికారి ముందడుగు వేసిన దాఖలాలు కనిపించలేదు. రియల్ ఎస్టేట్ దారుల ఆక్రమణకు అనుగుణంగా వారి వారి అవసరాలకు రూ.కోట్లకు పడగలేత్తేందుకు ఆ జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రజలకు తీరని ద్రోహం చేసింది. ప్రకృతి వనరుల విధ్వంసం, పశుపక్షాదులు, రైతులు, పంటలు పండించే అవకాశం ఉన్న ఏ ప్రభుత్వం వచ్చినా ఆ నేతల చేతుల్లోకి వెళ్లి రియల్ వ్యాపారులకు కొమ్ముకాయడమే లక్ష్యంగా ఆ ప్రాంతంలో పాలన సాగుతుండటంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా ఎవరైనా జిల్లాలోనీ నిజాయితీ ఐఏఎస్ అధికారులు స్పందించి రెవెన్యూ దొంగ లెక్కలకు చెక్ పెట్టేలా పురాతన బ్రాహ్మణపల్లి చెరువును కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# శ్రీవారి చక్రస్నానం

▸▸ మొదటి పేజీ తరువాయి : కలిపిన పవిత్ర జలంతో చక్ర స్నానం, అవబృత స్నానం, లఘు సంప్రోక్షణ నిర్వహించారు. తదుపరి అర్చకులు పవిత్ర జలాలను భక్తజనంపై చల్లి సందడి సందడిగా వసంతోత్సవ క్రతువులో పాత్రులైనారు. పల్లకీ మోసిన బోయలు ఒకరిపై ఒకరు ఉత్సాహంగా రంగుల నీళ్లు చల్లుకున్నారు. శ్రీవారి చక్ర స్నానాన్ని వీక్షించిన సమస్త భక్తజనం స్వామికి భక్త పునీతులైనారు. తదనంతరం భాజా భజంత్రీలు నడుమ ఉత్సవమూర్తులను ఆలయానికి చేర్చి అక్కడ స్వామివారికి ఆరాధన, మహా మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ధ్వజ అవరోహణం, రాత్రి స్వామి వారి శయనోత్సవం శాస్త్రోప్తంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి కె. విజయ్ కుమార్, అర్చకులు సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సమస్త భక్తులు పాల్గొన్నారు.

# పామిడి ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్



అనంతపురం, మేజర్ న్యూస్ : పామిడి పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం ఓ రోగికి ఆ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులు అరుదైన ఆపరే షన్ చేశారు. వివరాల్లోకి వెళితే... వజ్రకరూరు మండలం లోని ఎన్ఎన్పీ తండాకు చెందిన గోవిందనా యక్ కొంతకాలంగా ఇన్ఫెక్టెడ్ పేటెంట్ యురాకస్ ఓంపాలిటిస్ అనే జబ్బుతో బాధపడుతున్నారన్నారు. బొడ్డు దగ్గర ఇన్ఫెక్షన్ అయినటువంటి ఈ రోగికి జనరల్ సర్జన్ డాక్టర్ కమలాకర్, అనస్తీషియా డాక్టర్ రాఘవేంద్రరెడ్డి పర్యవేక్షణలో ఆపరేషన్ విజయవంత మైందన్నారు. శరీరంలో ఏర్పడే చిన్న చిన్న కణ తులు, లైపొమా, అప్సెస్ వంటి కేసులకు కూడా పామిడి ప్రభుత్వాసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ సక్సెస్ నిర్వహించి నందుకు వైద్యులకు, వైద్య సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- కత్తిపోట్లతో వచ్చిన రోగికి మెరుగైన వైద్యం
- ప్రాణాలను రక్షించిన వైద్యులు
- అరుదైన శస్త్ర చికిత్స



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గుంతకల్ మండలంలో అబ్దుల్లా అనే వ్యక్తి కత్తి పోట్లతో ప్రాణాపాయ స్థితిలో అనంతపురం జనరల్ హాస్పిటల్ కు ఈనెల 18న సాయంత్రం వచ్చారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి వెంటనే ఆపరేషన్ చెయ్యడం జరిగింది. అందులో భాగంగా ఆయనకు రక్తస్రావం ఎక్కువగా జరగడంతో (3లీటర్లు కు పైగా ), దాదాపు ఆపరేషన్ తరువాత 11 రక్త బాటల్స్ ఎక్కించి ( పిఆర్‌బి సి -7, ఎఫ్ ఎఫ్ పి - 2, ప్లేట్లెట్స్ 2) దాదాపుగా 12 రోజులు ఇక్కడే ఉంచి పూర్తిగా కోలుకునేలా చేసి, డిచ్చార్జీ చెయ్యడం జరిగింది. రోగి, రోగి బంధువులు డాక్టర్లకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. జనరల్ సర్జరి ప్రధానాచార్యులు డాక్టర్ రామస్వామి నాయక్ అద్వర్యం లో సహ ఆచార్యులు డాక్టర్ ఉజ్జనేశ్వరి, ఆచార్యులు డాక్టర్ రష్మీ డాక్టర్ రమణా నాయక్, పీజీ లు డాక్టర్ రమ్య, డాక్టర్ విశాల్ డాక్టర్ అభిలాష్. మరియు సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ సునీల్ కళ్యాణ్ దేవ్, అనస్టిషియాడాక్టర్లు, డాక్టర్ నవీన్, డాక్టర్ జ్యోష్న అందరు కలసి రోగిని సురక్షితంగా ఆపరేషన్ చేసి ఇంటికి పంపడం జరిగింది. పూర్తి ప్రాణాపాయ స్థితిలో వున్నా రోగిని సరైన వైద్యం అందించి పూర్తిగా కోలుకున్న తరువాత డిచ్చార్జీ చెయ్యడం,వైద్యులు కూడా సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# పేదల ప్రభుత్వానిదే మరోసారి అధికారం

## -వైఎస్ఆర్‌సీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో పేదల సామాన్యుల ప్రభుత్వం మరోసారి రాబోతోందని, ఎన్ని కుట్రలు పన్నినా ఫ్యాను గాలి వీచిందని, ఐదు సంవత్సరాల క్రితం ఇదేరోజు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ వస్తేనే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి రాష్ట్రం అంతా ముఖ్యంగా రాయలసీమ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే పేదలు సామాన్యులు అందరూ జగన్ అన్న ముఖ్యమంత్రి కావాలని అండగా నిపబడ్డారన్నారు.కరోనా సమయంలో పేదల అభ్యున్నతే ధేయంగా ఉచితంగా విద్యా వైద్యం ఉపాధి అందించారు.అనంతపురం జిల్లాలో వైఎస్సార్సీపి ప్రభంజనం సృష్టించబోతోంది అన్నారు.పోయిన ఎన్నికల మాదిరే జిల్లాలో అత్యధిక స్థానాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, దేవేంద్ర ,శివ శంకర్ ,సుబ్బుఆచారి ,కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఆర్‌బికె కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



నల్లమాడ, మేజర్ న్యూస్: రైతులకు ఖరీఫ్ సీజన్లో విత్తన వేరుశనగ కాయ లను రాయితీ ధర తో పంపిణీ చేయడం జరు గుతుంది. అందులో భాగంగానే జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి వైవి సుబ్బారావు రైతు భరోసా కేంద్రాలు వద్ద పంపిణీ చేస్తున్న విషయాలపై రైతులతో ఆరా తీశారు. ఈ సంద ర్భంగానే మండలంలోని వంకరకుంట నుండి సీకివారి పల్లి వెళ్తున్న ఆటో ను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంబడిం చారు. అనంతరం ఆ కాయలు ఎక్కడికి తీసుకు వెళుతున్నార న్న విషయాలను సంబంధిత సూర్య నారాయణ అనే రైతు అడిగి తెలుసు కున్నారు. వంకరకుంట గ్రామానికి చెందిన రైతుల వద్ద నుండి తన పొలంలో వేసు కునుటకు తీసుకొన్నట్టు వ్యవసాయ శాఖ అధికారికి తెల పడం జరిగింది. అంతే కాకుండా వేరుశనగ కాయలను ఎటువంటి దుర్వినియోగం చేయనని రాతపూర్వకం గా జిల్లా అధికారికి రాసివ్వడం జరిగింది. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు ఇలా ఒక రెవిన్యూ గ్రామంనుండి ఇంకొక రెవిన్యూ గ్రామానికి తీసుకు వెళ్లడం నిషే ధమని,ఈ సంవత్సరం ప్రతి రైతుఈ పంట నమోదు చేసుకోవా లని విత్తనాలను తీసు కొన్న రైతులు నమోదు కానట్లయితే వారి పేర్ల ను బ్లాక్ లిస్ట్ లో ఉంచి వారికి రావలసిన ప్రభుత్వ పథకాలను అనర్హులు గా పరిగ ణిస్తామని తెలిపారు. రెడ్డిపల్లి లో వున్న వేరు శనగ పప్పు మిషన్ లను ఆకస్మికతనిఖీ చేశారు. వేరుశనగ విత్తన కాయలను రైతుల దగ్గర తీసు కొన్నా, నిల్వ ఉంచి నా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లుహెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి. సుమతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దిగువపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి

## - తాగునీటికై వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామ ప్రజలు

## - అధికారులు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు



**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని డబు రువారిపల్లి పంచాయతీ దిగువపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామంలో రెండు తాగునీటి పథ కాలు ఉన్నాయి. సుమారు పదిహేను రోజులుగా తాగునీటి పథకాలు పనిచేయడం లేదు. తాగునీటి పథకాల మర్మత్తుల పై గ్రామ పంచాయతీ పాలకులు, అధికా రులు దృష్టి సారించక పోవడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులని గ్రామస్తులు ఎదుర్కొంటు న్నారు. మహిళలు, వృద్ధులు, పిల్ల పాపల తో కలిసి గ్రామ సమీపంలోని వెంకట నారాయణ, అంజనప్పలకు చెందిన వ్యవసాయ బోర్ల వద్ద నుంచి తాగు నీటిని ద్విచక్ర వాహనాలపై బిందెల తో తీసుకొస్తున్నారు. అదికూడ కరెంట్ ఉంటేనే నీళ్ళు దక్కే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతు న్నారు. ఈ పరిస్థితుల్లో పాడి ఆవులకు తాగు నీటిని సమకూర్చు కోవడం చాలా ఇబ్బం దిగా మారిందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నెలకొన్న నీటి సమ స్యను స్థానిక సంస్థల పాలకులు, అధికా రులు దృష్టికి తీసుకెళ్లా మని కాని తాగునీటి పథకాల మరమ్మతు లపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని కొందరు స్థానికులు వాపోతున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న నీటి సమ స్యను పరిష్కరించా లని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీటి పథకానికి ఉన్న కేబుల్ వైరు చోరికి గురైందని, తాగునీటి సమస్యను ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరి స్తామని ఆర్డబ్ల్యుఎస్ జెఈ దీపికా రెడ్డి తెలిపారు.

# దళిత న్యాయవాది సంపత్ కుమార్ హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరంలో దళిత న్యాయవాది యన్.యస్.యు.ఐ.జాతీయ కార్యదర్శి సంపత్ కుమార్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఏ పి. ఎస్ సి, యస్ టి. వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరాం, న్యాయవాది నరసింహులు, ఎంటర్ప్రెనర్ శాంతిస్వరూప్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం వారు ధర్మవరంలో సంపత్ కుమార్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కటిక జయరాం మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ఏడుగంటల సమయంలో హిందూపురంలో ఇంటిలో ఉన్న వ్యక్తిని కొందరు పిల్చుకెళ్ళి హత్యచేసి ధర్మవరం ప్రాంతంలో పడేసి వెళ్లారన్నారు. ఈ హత్యకు కారకులైన వారిపై యస్ సి.యస్.టి.అట్రాసిటీ క్రింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల పై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు సంపత్ కుమార్ హత్య నిందితులను శిక్షించాలని కోరారు.



# ముగిసిన అమ్మవారి ఉత్సవాలు

## - పుట్టింటికి తరలిన చిన్నమ్మ తల్లి ఆభరణాల పెట్టె

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వంకరకుంట సమీపంలో తుమ్మల దుర్గం లో వెలిసిన చిన్నమ్మ పరస ఉత్సవాల్లో భాగంగా గురువారం వంకర కుంట నుంచి పుట్టినిల్లు ఓబుల దేవర చెరువు మం డలం బత్తినపల్లికి, నల్లమాడ మండలం నుంచి చెరువు వాండ్ల పల్లి కొత్తపల్లి, నల్లమాడ చిల్లగుర్లపల్లి ఎద్దుల వాండ్లపల్లి, ఎద్దుల వాండ్ల పల్లి తాండ, చౌటుకుం టపల్లి గ్రామాల మీదుగా బత్తినపల్లి గ్రామానికి తీసుకొ చ్చారు. దీంతో అమ్మ వారు ఉత్సవాలు ముగిశాయి. ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీ సులు గట్టి చర్యలు చేపట్టారు. నాలుగు రోజులు పాటు అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి పరస కార్యక్రమంలో పాల్గొనటంతో పాటు పూజలు నిర్వహిం చారు.



### ధర్మవరంలో కలకలం..

# ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యదర్శి దారుణ హత్య

**-ధర్మవరం చెరువు వద్ద లభ్యమైన మృతదేహం**

**-హత్యకు స్థల వివాదమే కారణమా?**

**-మృతదేహాన్ని సందర్శించిన మాజీ పీసీసీ, జిల్లా అధ్యక్షులు**

**-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి**





**ధర్మవరం మేజర్ న్యూస్..** ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యదర్శి కేరళ రాష్ట్ర ఇన్చార్జ్ సంపత్ కుమార్(32) దారుణ హత్యకు గురయ్యారు. ఈయన మృతదేహాన్ని ధర్మవరం చెరువు వద్ద కంపచెట్లలో పడవేశారు. ఎక్కడో చంపివేసి ఇక్కడ పడవేసి ఉంటారు అన్న అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. హిందూపురానికి చెందిన సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటుండడంతో అది స్థానం జాతీయ స్థాయి ఎన్ ఎస్ యు ఐ విభాగం కార్యదర్శిగా మరియు కేరళ రాష్ట్ర ఇన్చార్జిగా నియమించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ధర్మవరానికి ఎటువంటి సంబంధంలేని సంపత్ కుమార్ మృతదేహం చెరువు వద్ద లభ్యం కావడం పట్ల పలు అనుమానాలకు రేకెత్తిస్తున్నాయి. ఎక్కడో చంపేసి శవాన్ని తీసుకొచ్చి ధర్మవరం సమీపంలోని చెరువు వద్ద పడవేసి ఉండటారని పలువురు వ్యక్తం చేస్తున్నారు. హత్యనుంచి తప్పించుకోవడానికి హంతకులు పథకం ప్రకారం శవాన్ని ఇక్కడికి పడవేసి ఉంటారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా సంపత్ కుమార్ అవివాహితుడు కాగా ఈయనకు తండ్రి ఓ సోదరి ఉన్నారు.

**ఇటీవల చంపుతామని సంపత్ కు బెదిరింపులు...**

ఇటీవల సంపత్ కుమార్ ను చంపుతామని హిందూపురానికి చెందిన ఓ న్యాయవాది నేరుగా బెదిరించినట్లు తెలుస్తోంది. భూములు స్థల వివాదాల్లో నెలకొన్న విభేదాల వల్లే ఈ హత్య జరిగి ఉండవచ్చన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అధికార పార్టీకి చెందిన ఆ న్యాయవాదితో స్థలం విషయంలో వివాదం నడుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సంపత్ ను కలిసి నిన్ను చంపుతానని బెదిరించినట్లు సంపత్ కుటుంబీకులు పేర్కొంటున్నారు. ఆయన అన్నట్లుగానే సంపత్ కుమార్ దారుణ హత్యకు గురై ఆయన శవం ధర్మవరం చెరువు కట్ట వద్ద లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. హంతకులు ముందు జాగ్రత్తగా సంపత్ కుమార్ ను ఎక్కడో చంపేసి ధర్మవరంలో పడేయడం ద్వారా ఆ కేసును తమ వైపు రాకుండా ఉండేందుకు ఇటువంటి చర్యకు పాల్పడ్డారన్న అనుమానాలను అటు పోలీసులు ఇటు కుటుంబీకులు వ్యక్తం చేస్తున్నారు.

**సంపత్ కుమార్ పై పలు కేసులు....**

హత్యకు గురైన ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యదర్శి సంపత్ కుమార్ పై పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. భూములు, స్థలాల సమస్యలతో పాటు మరికొన్ని కేసులు కూడా ఈయన పై ఉన్నట్లు తెలుస్తోంది. అయితే చంపుతామని బెదిరించిన వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? లేదా మరికొన్ని కేసుల్లో సంబంధించి మరొకరు ఎవరైనా హత్య చేసి ఉండవచ్చా? అన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. అయితే సంపత్ కుమార్ హత్యపై ఇప్పటికే పోలీసులు ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ....**

ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యదర్శి సంపత్ కుమార్ హత్య విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ హుటాహుటిన ధర్మవరం చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.హత్యకు గల కారణాలను స్థానిక డిఎస్పి శ్రీనివాసులు, సీఐ సుబ్రహ్మణ్యంలను అడిగి తెలుసుకున్నారు. హత్యకు కారకులు ఎవరైనా ఉపేక్షించే ప్రసక్తి ఉండదని హంతకులు ఎక్కడ తలదాచుకున్న పట్టుకు తీరాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

**మృతదేహాన్ని సందర్శించిన మాజీ పీసీసీ అధ్యక్షులు.....**

కాంగ్రెస్ పార్టీకి చెందిన సంపత్ కుమార్ దారుణ హత్య గురికావడం పట్ల పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీమంత్రి శైలజానాథ్, జిల్లా అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ధర్మవరం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని సంపత్ కుమార్ శవాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంపత్ తండ్రి బంధువులను పరామర్శించి ఓదార్చారు. సంపత్ హత్య చేసిన హంతకులను వెంటనే పట్టుకొని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సంపత్ కుమార్ హత్య కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని శైలజానాథ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొనడం వల్లనే అది ఓర్వలేక హత్య చేశారన్నారు.

### ఎన్ఎస్‌యుఐ

## జాతీయ కార్యదర్శి దారుణ హత్య అమానుషం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి, కేరళ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్ దారుణ హత్య అమానుషమని మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలోని రెండవ చెరువు వద్ద అతి దారుణంగా హత్య చేసి పడేసిన సంపత్ కుమార్ మృతదేహం వద్ద చేరుకొని, సంతాపం తెలియజేసి, ఈ దారుణ హత్యకు గల దుండగులను పట్టుకొని వెంటనే కేసు నమోదు చేయని వారు వన్ టౌన్ పోలీసులకు డిమాండ్ చేశారు. అసలు ప్రజాస్వామ్యంలో ఇటువంటి దారుణాలు జరగడం, అతి చిన్న వయసులో సంపత్ కుమార్ ని దారుణంగా హత్య చేయడం సమంజసం కాదని వారు తెలిపారు. ఈ సమాచారాన్ని రాహుల్ గాంధీకి కూడా తెలపడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మా పోరాటాలు ఆపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన్న అశ్వర్థ నారాయణ, అనంతపురం జిల్లా ఎన్ ఎస్ యు ఐ లీడర్లు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా మాసిక మహోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధి సెక్టార్ లోని కోట అంగన్వాడి కేంద్ర పరిధిలో మాసిక మహోత్సవం సూపర్వైజర్ మణిమాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ వేడుకలు వారం రోజులు పాటు నిర్వహిస్తారు. అనంతరం మణిమాల మాట్లాడుతూ నెలనెలా వచ్చే ప్రకృతి సహజమైన రుతు క్రమం గూర్చి అపోహలు దూరం చేస్తే దాని పట్ల అవగాహన కల్పించడమే ఈ మాసిక వారోత్సవ ప్రాధాన్యత అని తెలిపారు. కిషోర్ బాలికలకు ఆహారము పరిశుభ్రత గూర్చి అదేవిధంగా రుతుక్రమంపై అవగాహన పై పాటించవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ తో పాటు కార్యకర్త సుగుణ గాయత్రి, హెల్పర్లు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిరం సుబ్బాదాసు సత్రం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 150మందికి పాలు, బ్రెడ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి దాతగా డీకే తులసమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతల సహాయ సహకారం లేనిదే కార్యక్రమాలు విజయవంతం కావని తెలిపారు. దాతలు కూడా ఇటువంటి కార్యక్రమాలకి ముందు రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేస్తున్న సేవలు అనన్యమైనవని, ఈ కార్యక్రమాలు రోగులకు ఒక వరం లాగా మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు ఆచారి, సాంబశివుడు, నాగిరెడ్డి, వెంకటేశు, వినోద్, జనార్దన్, కాకుమాని సాగర్, అశోక్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో పోలీసుల సమావేశం





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గురువారం మండల పరిధిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వచ్చే నెల 4వ తేది జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ సాధారణ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. గోరంట్ల మండలంలో సెక్షన్ 144 అమల్లో ఉంటుంది కావున, ప్రజలు ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఏర్పడి ప్రజాశాంతికి భంగం కలిగించరాదు. మండలము లో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుంది కనుక సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదు, కావున న గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తులు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు. గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తులు ఎవరు కూడా బాణసంచా పేల్చుటకు అనుమతి లేనందున ఎవరు కూడా బాణసంచా పేల్చరాదు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై రౌడీ సీట్లు, జిల్లా బహిష్కరణ లేదా పీడీ యాక్ట్ అమలు చేయబడతాయి. కౌంటింగ్ సందర్భంగా మండలంలో కేంద్ర సాయుధ బలగాలు మోహరింపబడతాయి. కౌంటింగ్ సందర్భంగా మండల పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. కావున పైన తెలిపిన ఆదేశాలను ఉల్లంఘించిన ఎడల చట్టరీత్యా తీసుకోబోయే చర్యలకు బాధ్యులు అవుతారని తెలపడం అయినది. మండల పరిధిలో సమస్యాత్మక గ్రామాలలో డ్రోన్ కెమరా, వీడియో కెమరా ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టడం జరిగిందన్నారు.

### ఉరి వేసుకుని

## యువకుడు ఆత్మహత్య



**రొద్దం, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు మందలించారని చంద్రమోహన్ అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు కుమారుడు(32) ఎం చంద్రమోహన్ గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి యశ్వంత్, ధ్రువ, ఇద్దరు కుమారులు ఉన్నారు. తాగుడుకు బానిసై బెకారుగా తిరిగితే భార్య పిల్లలను ఎలా పోషిస్తావు అని తల్లిదండ్రులు మందలించడంతో విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై వలి భాష కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని సివిల్ సప్లై గోదాము నందు గురువారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నాయకులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గానికి అండగా 1970 మే 30న సిఐటియు ఏర్పడిం దన్నారు. దేశంలోని కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ ఎన్నో పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు కార్మిక వర్గాన్ని రాజకీయంగా చైతన్య పరుస్తూ సమాజ మార్పుకు సిఐటియు కృషి చేస్తుందని తెలిపారు. నేను దేశంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ మతోన్మాద చర్యలను ఎండగడుతూ రైతు ప్రజా పోరాటాలకు సిఐటియు అండగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జివిల్ నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, రామమోహన్, నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయ కులు బాబ్జాన్, సివిల్ సప్లై నాయకులు శివప్రసాద్, ఫక్రుద్దీన్, రాము, ,మున్సి పల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపాలు, బాలకృష్ణ,జనార్ధన, పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోలకు ఆర్థిక సహాయం



కదిరి, మేజర్ న్యూస్ : ఏ.పి.ఎస్.ఆర్టీసీ సంస్థ లో పనిచేసి, క్రెడిట్ కోపరేటివ్ సోసైటి లో సభ్యత్వం కలిగివుండి. 30జూన్ 2023 నాటికి ముందుగా ఆర్టీసీలో పదవీ విర మణ పొందిన మాజీ ఉద్యోగులు ఆర్థిక సహాయంనకై దరఖా స్తు చేసుకోవాలని కదిరి డిపో ఎన్.ఎం.యు.ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిమోహన్ తెలి పారు. ఈ మేరకు పూర్తి వివరాలను సిసి ఎస్ సెక్రటరీ తలాటం త్రాసు నోటిఫికేషన్ నెంబరు 532 ను విడు దల చేసినట్లు అసిస్టెం ట్ మేనేజర్ మోక హరిమోహన్ తెలి పారు. ఈ ఆర్థిక సహా యం కోసం సిసిఎస్ లో సభ్యుడు కనీసం 5 సంవత్సరాలు సర్వీసు కలిగివుండాలి. తేది: 1.7.24 నాటికి 59/63 నిండి వుండాలని, సిసిఎస్ లో నిర్వహిం చబడే అధికవడ్డీ స్కీం లో వున్నవారు అనర్హు లు. అర్హత కలిగిన వారికి ప్రతి ఏడాది మెంబరు షిప్ నకు రూ.55లు మేరకు కనిష్టంగా రూ.1000 నుండి రూ.2200 వరకు వృద్ధాప్య ఆర్థిక సహాయం పొంద వచ్చును. ఇందుకు గాను నిర్ణీత దరఖాస్తు ఫారం లో వివరాలన్ని యు భర్తీ చేసి, తేది: 30.6.2024 లోగా సిసిఎస్ సెక్రటరీ విజ యవాడ కు పంపు కోవలెను. దరఖాస్తు లను సమీప డిపోమే నేజరు కార్యా లయం లోను, సిసిఎస్ డేలిగే ట్స్ వద్ద లభించును. మిగతా వివరాలకు సిసిఎస్ వెబ్ సైట్ నుండి పొందవచ్చునని హరిమోహన్ తెలిపారు. నగదు ఆగస్టు 1 న ఆన్ లైన్ బ్యాంకింగ్ ద్వారా రిటైర్డు ఉద్యోగుల అకౌంట్స్ లో జమ చేయ బడునన్నారు.

# చికిత్స పొందుతూ బాలిక మృతి..

## – బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పామిడి మండలం పీ కొండాపురం గ్రామానికి చెందిన టీ ప్రశాంతి అనే ఆరేళ్ల చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందింది. బుధవారం ఉదయం బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం పామిడి కొండాపురం గ్రామానికి చెందిన వారు బెంగళూరులో జీవనం సాగించేందుకు వెళ్లారు. వారు అక్కడ గుడిసెలను ఏర్పాటు చేసుకొని తమ జీవితాలను గడుపుతున్నారు. అయితే బుధవారం ఉదయం వారి గుడిసెలలోకి వాహనం వేగంగా వచ్చి దూసుకెల్లడంతో టీ ప్రశాంతి అనే చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఆమెను సైంట్ జాన్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు అనంతపురం తరలించమని సూచించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# వేసవిబడి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు పంపిణీ

హిందూపురం మేజర్ న్యూస్:–హిందూపురం పట్టణంలోని త్యాగరాజ నగర్‌లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప ఆధ్వర్యంలో కీర్తిశేషులు నాగశేషుడు జ్ఞాపకార్థం వై.కుల్లాయమ్మ సౌజన్యంతో కొనసాగుతున్న ఇరవై ఆరవ యేడాది ఉచిత వేసవి బడి విద్యార్థులకు ముద్దిరెడ్డిపల్లిలో గల ఏసియన్ సిల్క్స్ పట్టు చీరల వ్యాపారి ఏ.సి.నాగరాజు సహాయంతో ఆయన చేతుల మీదుగా గురువారం రైటింగ్ ప్యాడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఏ సి.నాగరాజు మాట్లాడుతూ పేద పిల్లల కు యేడాది పొడవునా చదువులకు పయోగపడే విధంగా వుండాలనే వుద్దేశ్యంతో రైటింగ్ ప్యాడ్లు పంపిణీ చేశామని తెలిపారు. అదే విధంగా అన్నదాత సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గోళ్ళాపురం బి.యన్. మంజునాథ్ సేవలు మరువలేనివి, ఆయన పేద విధ్యార్థులకు చేస్తున్న అన్నదానం సేవలు కొనియాడదగివని అన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు 5 రోజుల పాటు అన్నదానం కార్యక్రమాలు కొనసాగించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కె.సాయికళ – కె.మాళప్ప దంపతులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి నిత్యం క్రమ శిక్షణతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నా మని కాలం వృధా కాకుండా విద్యార్థులకు సరికొత్త విషయాలలో బోధన జరుగుతోందని అన్నారు. ముదిరెడ్డిపల్లి ఏ.సీ.నాగరాజు ప్రతి యేడాది వేసవి బడికి



సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.సాఫ్ట్వేర్ ఇంజనీర్ గోళ్లాపురం మంజునాథ్ విద్యార్థులకు బోజన సదుపాయాలు, మంచి పోషక విలువలు కలిగిన పళ్ళు సమకూర్చడం విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించే విధంగా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ శ్రీ శైలం,సాయి అరవింద్, కంప్యూటర్ మాస్టర్ కోదండ, ఉపాధ్యాయులు బి. యస్. కుమారి, మమత, సిరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యాన్ని, సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి డా.నాగప్ప

## – జయంతి సభలో కొనియాడిన వక్తలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తన రచనల ద్వారా సాహిత్యాన్ని, సమాజాన్ని ప్రభావితం చేసిన అరుదైన వ్యక్తి డా.నాగప్ప సుందరర్రాజు అని వక్తలు కొనియాడారు. గురువారం నగరం లోని ఎస్కేయూలో నాగప్ప గారి సుందర్ రాజు 56వ జయంతి సాహితీ సభను ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలుగు ఆచార్యులు బాలసుబ్రమణ్యం, ముఖ్య వక్తులుగా పి. రమేష్ నారాయణ,జెన్నే ఆనంద్ , విచ్చేసి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. నాగప్ప గారి సుందర్ రాజు తనకంటూ ఒక భాషను, బలమైన గొంతును సృష్టించుకుని కవిగా, కథకుడిగా, పరిశోధకుడిగా, విద్యార్థి ఉద్యమ నాయకుడిగా అత్యంత ప్రభావవంతమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. తన రచనల్లో అటు బ్రాహ్మనీయ సమాజాన్ని,అది అవలంబించే అణచివేత ధోరణులను ఖండిస్తూ, తన రచనల ద్వారా చీల్చి చెండాడుతూ అటూ సాహిత్యాన్ని, సమాజాన్ని చైతన్యం వైపు నడిపించి నూతన ఒరవడి కలిగిన సాహితీ సంపదను సృష్టించాడని తెలిపారు. దళిత సౌందర్య శాస్త్రానికి కొత్త బాటలు వేసి దళిత తత్వాన్ని చాటి చెప్పాడన్నారు. దళిత సాహితీ వేదిక, ద్వారా అనేకమంది దళిత రచయిత, రచయిత్రులను ఈ సమాజానికి అందించాడన్నారు.. చిన్నతంలోనే నిరుపేద కుటుంబం నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో విద్యాభ్యాసం (పిజి, యంఫిల్. ,



పి.హెచ్.డి) చేసి చదువుకుంటున్న సమయంలోనే పేద విద్యార్థుల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలను ఆయన కొనసాగించాడన్నారు. ఆ రోజుల్లో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో చదవాలి అంటే ఎంతో ప్రామిణ్యం కలిగి ఉండాలి అలాంటి యూనివర్సిటీలో పేద విద్యార్థుల పక్షాన పోరాటాలు కొనసాగించి విద్యార్థులకు న్యాయం చేస్తూ సమాజంలో జరుగుతున్న సమస్యలపై నిరంతరం కొట్లాడిన వ్యక్తి నాగప్ప గారి సుందర్రాజు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యస్.సి , యస్, ఎస్టీ, జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, ఓటిడియార్ జిల్లా కార్యదర్శి ప్రకాష్, రచయిత్రి అరుణ, రేపల్లె రాముడు, నాగేంద్ర, నాగప్ప గారి ఆనంద్, ఏఐయస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన, జిల్లా నాయకులు బాలకృష్ణ,అరుణ్ కుమార్ పెద్దఎత్తున విద్యార్థులు ,పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి అర్బన్ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం పుట్టపర్తి ప్రశాంతి గ్రామ్ ,సిపిఎం కార్యాల యం లో జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటి యు నాయకులు గంగాధర్ ఆఫీస్ కార్యదర్శి సిద్దు కార్యాలయం ఎదురుగా జెండాను ఆవిష్క రించారు అనంతరం వారు మాట్లాడుతూ సిఐటియు కార్మిక సంఘం ఏర్పడి నేటితో 54 సంవత్సరాలు కావస్తోందని, భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడటంలో ఒక చారిత్రక నేపథ్యంలో సిఐటియు ఏర్పడిందని ఆనాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా 1991 నుంచి మన దేశంలో సరళీకరణ, ప్రపంచీ కరణ, విధానాలను ఎదుర్కొనడంలో జరుగుతున్న పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించడంలో ఎంతో ముందుం దని, దేశవ్యాప్తంగా స్కీం ,కార్మికుల పోరాటాలను దేశమంతా విస్తరింప చేయడంలో కృషి చేసిందన్నారు. అన్నింటిని మించి బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచడానికి నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురసార్కాల ప్రదానోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన 2023-24 విద్యా సంవత్సరంలో టెన్త్,ఇంటర్మీడియెట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జూన్ 2న అనంతపురము నగరంలోని రుద్రంపేట బైపస్‌లోని వాల్మీకి కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు ఆర్‌సి. అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఏ.చైతన్యకుమర్, కోశాధికారి జి.పవన్ కుమర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నెం. 944077519, 8309090406కు సంప్రదించాలని తెలిపారు.

# రైలులో నుంచి పడి యువకుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మారుతీ నగర్ మొదటి క్రాస్ వద్ద ఉన్న రైల్వే ట్రాక్ సమీపంలో రైలులో నుంచి పడి కర్ణాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా సిరిగుప్ప కు లోని దేవీనగర్కు చెందిన హరిజన సురేష్ (20) అనే యువకుడు మృతి చెందాడు. బెంగళూరు నుంచి బళ్లారికి హంపి ఎక్స్ప్రెస్ లో వెళ్తుండగా నగర శివారులోని మారుతీ నగర్ మొదటి క్రాస్ లో ఉన్న రైల్వే ట్రాక్ పై పడి మృతి చెందినట్లు స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని మార్చురీకి తరలిం చారు. సంఘటనకు సం బంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలోని ప్రతి అసెంబ్లీకి

# కౌంటింగ్ ప్రక్రియ 14 టేబుళ్లు ఏర్పాటు..

### – జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు



లేపాక్షి/ హిందూపురం మేజర్ న్యూస్:– జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయా కౌంటింగ్ కేంద్రాలలో 14 టేబుళ్లు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు పేర్కొన్నారు.గురువారం లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, బిట్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను, భద్రతాచర్యలను కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు అన్నీ ముందస్తుగానే పూర్తిచేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అధికారులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు వెళ్లేందుకు బారికేడ్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు కోసం చేపట్టవలసిన ఏర్పాట్లన్నీ సంబంధిత రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారుఆయా నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. బిట్ కళాశాల, లేపాక్షి గురుకుల పాఠశాల ప్రధాన ద్వారం వద్ద బందోబస్తు పటిష్టంగా కొనసాగించాలని, 24/7 బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ వీ ఎం ల కౌంటింగ్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ,(గజెటెడ్), ఒక కౌంటింగ్ అసిస్టెంట్ , కౌంటింగ్ స్టాఫ్ ఒకరు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, అదే విధంగా ప్రతి టేబుల్ వద్ద పోస్టల్ బాలెట్ కోసం ఒక సహాయ రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్ (గజెటెడ్) , ఇద్దరు కౌంటింగ్ అధికారులు (గజెటెడ్) , ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. ఆ విధంగా కౌంటింగ్ ప్రక్రియ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆర్వోలను సూచించారు. అదే విధంగా ఈటిపిబీస్ కు సంబంధించి ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్ , ఒక అసిస్టెంట్, ఒక ఎఆర్ఓ ఉంటారని అన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళుటకు సిబ్బందికి, ఏజెంట్ల కు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈవీఎం ల ఓట్ల లెక్కింపు కేంద్రం లో వరుసకు ఏడు చొప్పున మొత్తం 14 టేబుల్ల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏయే బ్లాక్ లలో ఏయే నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుందో అందరికీ అర్థం అయ్యేలా సైన్ బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ ఆర్వో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్ ఓ వంశీకృష్ణ, మడకశిర నియోజకవర్గం ఆర్వో గౌరీ శంకర్, పుట్టపర్తి ఆర్వో భాగ్య రేఖ, ధర్మవరం ఆర్వో వెంకట శివ సాయి రెడ్డి ,ఆయా నియోజకవర్గాల సహాయ ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు

# ఓటమి భయం పట్టుకుంది..

### – ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం మేజర్ న్యూస్ : ఎన్నికల ఫలితాలు సమీపి స్తున్న కొద్దీ వైసీపీ నేతల్లో ఓటమి భయం పెరిగిపో తోందని ధర్మవరం నియోజ కవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాద వ్ పేర్కొన్నారు. పట్టణం లోని బిజెపి కార్యాలయంలో గురువారం కౌంటింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఓట్ల లెక్కింపు విషయమై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పలు సూచనలు ఇచ్చారు. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని తెలిసిపోయిందని అందుకే ఎన్నికల కమిషన్ పై విమర్శలు గుప్పిస్తున్నాడని చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మే 13న వైసిపి ఓటమిని నిశ్చయించారని జూన్ 4న ఫలితాల ద్వారా వైసిపి ఓటమిని పరిపూర్ణం చేయబోతున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందనే అక్కసుతోనే సజ్జల రామకృష్ణారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడని చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత 15 రోజుల్లో 8 మంది రైతులు ముగ్గురు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

ఒకవైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుని కష్టాల్లో ఉంటే సీఎం విదేశీ పర్యటనల్లో వినోదాల్లో మునిగితేలు తుండడం బాధాకరమన్నారు. వైసిపి అవినీతి పాలనకు చరమగీతం పాడే రోజులు రానున్నాయని, ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత ఎన్నికల్లో విజయం సాధిం చబోయే ఎన్డిఏ కూటమి తీసుకోబోతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం పురుషోత్తం గౌడ్, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, గుడిసె దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.




## రామభక్తిని చాటుకున్న బెంగళూరు వాసులు

### – ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఉన్న పురాతన రామస్వామి దేవాలయం పునర్ నిర్మాణానికి తమ వంతు భాగంగా సాయి మురారి హెూమ్స్ భాగస్వాములు కెంపరాజు రాజశేఖర్ ఆర్ మురలీకృష్ణ హెచ్ సి శివరాజ్ పి వేణుగోపాల్ రెడ్డి శ్రీరాముని మీద తమకున్న భక్తి భావంతో రెండు లక్ష రూపాయలు విరాళం తమ సహచరుడైన కెంపరాజ్ రాజశేఖర్ కు చెక్కును అందజేశారు వారు మాట్లాడుతూ శ్రీరాముని ఆలయ నిర్మాణంలో తమవంతుగా శ్రీరాముని మీద భక్తి భావంతో విరాళాన్ని అందజేశామని తెలియజే శారు . శ్రీరామ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రామాలయం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ఈ భాగస్వాములు శ్రీరాముని ఆశీస్సులతో వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు అలాగే శ్రీరాముని ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు విరాళాలు ప్రకటించి శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

## సజావుగా వేరుశనగ విత్తన పంపిణీ



పెనుకొండ, మేజర్ న్యూస్ : రైతు భరోసా కేంద్రాలలో విత్తనవేరుశెనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు బుధవారం నుండి పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారిణి కె. సి. చందన తెలియజేశారు. గురువారం పెనుకొండ రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ పంపిణీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇప్పటి వరకు పెనుకొండ మండల వ్యాప్తంగా ఉన్న 13 ఆర్‌బీకేలకు 603.03 క్వింటాళ్ల వేరుశనగ రావటం జరిగిందని... 886 మంది రైతులకు 773.03 క్వింటాళ్ల వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. ఇంకా ఎవరైనా రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. కార్యక్రమంలో ఏఈఓ యం. అశోక్ కుమార్, విఏఏ అనిత, రైతులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

## లాటరీ పద్ధతిలో గిరిజన గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్లను గురువారం నగరంలోని నవోదోయ కాలనీలో గిరిజన బాలికల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి సీట్లను భర్తీ చేశారు. అనంతపురము గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 3వ తరగతి ప్రవేశానికి ఓసీ క్యాటగిరిలో రెండు దరఖాస్తులు, 6వ తరగతి రెండు ఖాళీ సీట్లకు 15 దరఖాస్తులు, 9వ తరగతిలో 2 సీట్లకు 4 దరఖాస్తులు రావడంతో అధికారులు, విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంతో లాటరీ తీసి విద్యార్థులను సీట్లకు ఎంపిక చేశారు. కదిరి గిరిజన బాలికల పాఠశాలలో 2 సీట్లకు 13 దరఖాస్తులు, 8వ తరగతిలో 1 సీటుకు 3 దరఖాస్తులు రావడంతో విద్యార్థులను లాటరీ పక్రియలో ఎంపిక చేసినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో 1211 ఖాళీ సీట్లు ఉండగా, ఇప్పటి వరకు 263 సీట్లు భర్తీ చేశామని, ఇంకా 948 సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు.





## ప్రజలకు పోలీసుల సూచనలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలం ఇల్లూరులో జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలతో ఫ్లాగ్ మార్చ్ ... ప్రజలకు పలు సూచనలను పోలీసులు చేశారు. కౌంటింగ్ నేపథ్యంలో ప్రజలు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో మెగా ఫోన్ ద్వారా పోలీసులు తెలిపారు. జూన్ 4 వ తేదీన కౌంటింగు జరుగనుంది. ఆరోజున అందరూ ప్రశాంతంగా ఉంటూ పోలీసులతో సహకరించండి అని అన్నారు. చట్టాన్ని అందరూ గౌరవించాలి. ఎన్నికలలో గెలుపోటములు సహజం. ఆప్రభావంతో గొడవలు, అల్లర్లకు పాల్పడకూడదు అని హెచ్చరించారు. 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రజలు గుమిగూడి గుంపులుగా ఉండరాదు అని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు. బాణాసంచా కాల్చరాదు. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శింగనమల సి.ఐ శ్రీధర్, గార్లదిన్నె ఎస్సై గౌస్ బాషా, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు , పోలీసులు పాల్గొన్నారు.

## బీసీ సెల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు



అగళి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా బీసీ సెల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర పుట్టినరోజు వేడుకల సందర్భంగా అగళిలోని ఆయన నివాసంలో వైఎస్ఆర్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గంలోని వైయస్సార్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఆయన స్నేహితులు అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా మహేంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మండల పరిధిలోగల పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేంద్ర తో కేక్ కట్ చేయించారు. . కేక్ ను నాయకులకు కార్యకర్తలకు అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, సర్పంచులు రంగప్ప, హనుమంతరాయప్ప, కృష్ణ నటరాజు,శివకుమార్, ఎంపీటీసీలు సతీష్,, హేమంత్ రాజు, వైకాపా నాయకులు నాగరాజు, గోవిందప్ప లింగరాజు, డీలర్ శ్రీనివాసు, పాల్గొన్నారు.

## గిరిజన యువకుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూడేరు మండలం జయ పురం గ్రామంలో గిరిజన యువకుడు మహేష్ పై కట్టెలతో తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన ఎంఎం హళ్లి గ్రామానికి చెందిన బిసి బోయ కులస్తులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. అనంతపురం సరోజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిరిజన యువకుడు మహేష్ ను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి,పోల వీరాంజనేయులు, ఎస్సీ ఎస్టీ పోరం నాయకులు మీనుగా రామాంజనేయులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని దాడి గల కారణాలను ఆరా తీశారు. ఇంటి ముందు కూర్చున్న గిరిజన యువకుడిని ఒకేసారి ఆరు మంది బోయ కులస్తులు విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ కేసు పై కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్కు ఫోన్ ద్వారా మాట్లాడి దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.

## 413 మందిపై బైండోవర్లు..

అనంతపురం, మేజర్ న్యూస్ : సమస్యలు సృష్టించే వీలున్న వారు, చెడు నడత కల్గిన వారిపై ముందస్తు చర్యలులో భాగంగా 413 మందిపై బైండోవర్లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు కౌంటింగు వేళ ఎలాంటి అల్లర్లు, ఘర్షణలకు వెళ్లొద్దని... ప్రశాంతంగా మెలగాలని సూచించారు. 160 మంది ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లకు కౌన్సెలింగ్ ఇదివరకే కేసులు ఉండటంతో పాటు ఈ ఎన్నికలలో ఘర్షణలకు పాల్పడిన 30 మందిపై రౌడీషీట్లు ఓపెన్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిల్లో మూడు చోట్ల కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. పోలీసులు ప్రజల్లో ధైర్యం నింపడం... పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచడానికి 14 చోట్ల ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించారు.



# కౌంటింగ్ ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలి

**– వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం రాత్రి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు – 2024 కౌంటింగ్ పై రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, నోడల్ అధికారులు, తహసీల్దార్ లు, కౌంటింగ్ సిబ్బందితో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల కమీషన్ అడిషనల్ ఏఆర్ఓలను నియమించడం జరిగిందని, వారికి విధి విధానాల నియామకం, కౌంటింగ్ పై పూర్తి శిక్షణ అందించాలని జిల్లా పరిషత్ సీఈవోని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన బ్యారీ కేడింగ్, టేబుల్స్, కుర్చీలు, తాగునీరు, భోజనం, తదితర అన్ని రకాల వసతులు, ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలన్నారు. లా అండ్ ఆర్డర్ అమలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కౌంటింగ్ తర్వాత చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో మానిటరింగ్ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, కరుణకుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, వీర్రాజు, చౌదరి, మధుసూదన్, ఓబుల్ రెడ్డి, రఘునాథరెడ్డి, గురుస్వామిశెట్టి, అప్పాజీ, శోభారాణి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నర్మదానది పుష్కర జలంతో బాబాకు అభిషేకం..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మే నెల 1వ తారీకు నుండి మే నెల 12వ తారీకు వరకు నర్మదా నది పుష్కరాలు జరిగిన విషయము విదితమే. ఇందులో భాగంగా సాయి ట్రస్ట్ వారు నర్మదా పుష్కరాలను పురస్కరించుకొని బాబా భక్తులందరూ కలసి పుష్కరాల సందర్భంగా ఓంకారేశ్వర్ లోని జాట్ కమ్యునిటీ హాల్ నర్మదా ఘాట్ వద్ద 12 రోజుల పాటు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర నుండి వచ్చే భక్తులకు నారాయణ సేవ (అన్నదానం) ఏర్పాటు చేసారు. అంతే కాకుండా సాయి ట్రస్ట్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన 1609 మంది నారాయణ బలి హెూమం, అంత్యేష్టి హెూమం, పిండప్రదానం నిర్వహించారు. అనంతరం నర్మదా పుష్కరాల నుండి తీసుకొచ్చిన జలంతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఆ పుష్కరాల జలంతో బాబా కు అభిషేకం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి ఈ కార్యక్రమం మొదలైంది ఉదయం విష్ణు సహస్రనామ పారాయణం, బాబాకు మరియు మహా శివునికి రుద్రాభిషేకం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. ఆయన బాబా మూలా విరాట్ కు, ఉత్సవ విగ్రహాలకు పుష్కరాల నీటితో అభిషేకం నిర్వహించారు.



పుష్కర నీటితో ఉదయం 5 గంటల నుండి 7:30 వరకు అభిషేకం నిర్వహించగా అనంతరం బాబా అలంకారం పూర్తిచేసి అనంతరం వచ్చే భక్తులతో ఉత్సవ విగ్రహానికి 7:30 నుండి 11 గంటల వరకు అభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్, దేవాయల కమిటీ శ్రీరాములు, దేవేంద్ర మరియు కోదండ రామ భక్త బృందం, సాయి సంస్థ సభ్యులు సభ్యులు, రాఘవేంద్ర, నారాయణ నాయక్ పాల్గొన్నారు

## కాలువల్లో పూడిక తీయండి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎస్‌యుసిఐ (సి) పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం ఆజాద్ నగర్ లో మురుగు కాలువల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఆజాద్ నగర్ 58 వ సచివాలయం అడ్మిన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌యుసిఐ (సి) పార్టీ జిల్లా కార్యదర్శి డి. రాఘవేంద్ర మాట్లాడుతూ అనంతపురం ఆజాద్ నగర్లో మురుగు కాలవల నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. నెలల తరబడి కాలవలలో పూడిక తియ్యక పోవటం వల్ల మురుగు నీరు బయటకు పొర్లి దుర్వాసన, అశుభ్రత వ్యాపిస్తున్నాయి. మురుగు కాలవలను క్రమం తప్పకుండా శుభ్ర పరచాల్సింది పోయి, ఎన్నో నెలలకు ఒక సారి జరిగే ఒక తంతు లాగా తయారయ్యింది. తీసిన పూడికను వెంటనే తరలించకపోవడం వల్ల, కుక్కలు ఆ పూడిక తీసిన కుప్పలను చెల్లాచెదురు చేయడం, అక్కడే పిల్లలు ఆడుకోవడం, పర్యవసానంగా అనారోగ్యం పాలవ్వడం జరుగుతోంది. అజాద్ నగర్ ప్రజలకు అనారోగ్య సమస్యలు రావడానికి కారణము అవుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, క్రమం తప్పకుండా పూడిక తీయడం, తీసిన పూడిక కుప్పలను వెంటనే తరలించాలని ఆయన డిమాండ్ చేస్తూ ఆజాద్ నగర్ 58 వ సచివాలయం అడ్మిన్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కామ్రేడ్ తబ్రేజ్, కామ్రేడ్ మహేష్, కామ్రేడ్ నాగరాజు, కామ్రేడ్ నరేంద్ర, కామ్రేడ్ చరణ్ తేజ్ పాల్గొన్నారు.



## నగరంలో పోలీసుల కవాతు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక కాలనీలు, ప్రాంతాలలో కొనసాగిన కవాతు కొనసాగింది. జిల్లా కేంద్రంలోని జెఎన్టీయు, చిన్మయ నగర్, బైరవ నగర్ లలో కొనసాగింది. అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, త్రీటౌన్ సి.ఐ ధరణీకిశోర్ మరియు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు , స్థానిక పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

